

వైద్య శిబిరంలో డాక్టర్లు, వాగ్దేవి కాలేజ్ ఫార్మసీ విద్యార్థులు

## నష్కల్‌లో ఉచిత వైద్య శిబిరం

చిల్పూరు, సెప్టెంబర్ 18 : హనుమకొండ పట్టణంలోని వాగ్దేవి విద్యా సంస్థలు, డాక్టర్ బీఎస్ శరవణభవ, డాక్టర్ ఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని నష్కల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్, లోబ్యాక్ పెయిన్ తదితర అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. బ్లడ్ గ్లూకోస్ మానిటరింగ్, బీపీ మానిటరింగ్, లో బ్యాక్ పెయిన్ హిప్ పెయిన్ ఎక్సర్సైజులకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్లు వివరించారు. ప్రజలకు అర్థమయ్యేలా వివరించిన డాక్టర్లకు గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మాడీ హెచ్‌వోడీ డాక్టర్ బీఎస్ శరవణభవ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీనివాస్‌రెడ్డి, ఫార్మకాలజీ హెచ్‌వోడీ డాక్టర్ ఈ వెంకటేశ్వర్లు, డాక్టర్ పీ గిరిజ, డాక్టర్ వీ స్నేహప్రియ, డాక్టర్ జీ లావణ్య, డాక్టర్ టీ శ్రీవర్ష, డాక్టర్ సఫియా నసీర్ డాక్టర్ ఏ మకరంద్ పాల్గొన్నారు.

సాహితీవేత్తల చిత్రపటాలతో విద్యార్థులు

## పాఠశాలకు సాహితీవేత్తల చిత్రపటాల బహూకరణ

బచ్చన్నపేట, సెప్టెంబర్ 18 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలు లక్ష్మీనర్సమ్మ వారి మామ జ్ఞాపకార్థం 100 మందికిపైగా తెలుగు సాహితీ మూర్తుల చిత్రపటాలను బుధవారం విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించేందుకు ఉపాధ్యాయురాలు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. అనంతరం ఆమెను పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు.

**సాఫ్ట్‌బాల్‌లో విద్యార్థి ప్రతిభ**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో పదో తరగతి చదువుతున్న రామ్‌చరణ్ జనగామలో జరిగిన జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపాడు. త్వరలో రాజన్న సిరిసిల్లలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పీడీ జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా రామ్‌చరణ్‌ను హెచ్ఎం వెంకట్‌రెడ్డి అభినందించారు.

## గ్రామాల్లో స్వచ్ఛతాహి సేవ

బచ్చన్నపేట, సెప్టెంబర్ 18 : స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం ర్యాలీలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు , వివిధ శాఖల అధికారులు, మహిళలు కలిసి ప్రదర్శన కొనసాగించారు. ఇంటింటా మొక్కలు పెంచి పర్యావరణానికి తోడ్పాటు అందించాలన్నారు.

## తాటి చెట్టుపై నుంచి గీత కార్మికుడికి గాయాలు

దేవరుప్పుల, సెప్టెంబర్ 18: మండల కేంద్రానికి చెందిన కల్లుగీత కార్మికుడు నాతి అంజయ్య బుధవారం తాటి చెట్టుపై నుంచి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. దీనికి సంబంధించిన వివరాలను గీతకార్మిక సంఘం అధ్యక్షుడు కారుపోతుల యాదగిరి తెలిపారు. బాధితుడు అంజయ్యను చికిత్స కోసం జనగామలోని దవఖానకు తరలించారు. అంజయ్యకు మెరుగైన వైద్యానికి ప్రభుత్వం సాయం అందించాలని యాదగిరి కోరారు. ఆయన వెంట నాయకులు తీగల దయాకర్, కారుపోతుల భిక్షపతి, గొడిశాల మల్లేశ్ నాతి శ్రీను ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-318996

**WANTED**

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K.
9160900024 / 9640400073.
NT-331771-All

**CHANGE OF NAME**

I, the undersigned **KATTEKOLA VENKATRAMA RAO** (New Name) Previously called **KATTEKOLA VENKATRAM RAO** (Old Name) and Residing at H.No. 2-12-294/1, Vidyaranyapuri, Opp: KUC 2nd Gate, Hanumakonda Dist.-506009, T.S., India Solemnly declare.

**CHANGE OF NAME**

I, **ABDUL MASOOD MOHD** S/o **ABDUL HUSSAIN** (New Name) previously called **ABDUL MASOOD** S/o **ABDUL HUSSAIN** (Old Name) and Residing at H.No. 15-2-368, Rangampeta, Warangal District-506 007, T.S., India, and solemnly declare.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 18 : జిల్లాలోని 283 గ్రామ పంచాయతీల్లో మూడు విడుతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రదర్శించిన డ్రాఫ్ట్ ఓటరు జాబితాను ఓటర్లు పరిశీలించుకోవాలని తెలిపారు. అందులో ఏవైనా అభ్యంతరాలు, మార్పులు, చేర్పులుంటే సరిచేసుకునే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. ఓటరు జాబితాపై ఈ నెల 14 నుంచి 21వ తేది వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని, 26వ తేదిలోపు మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియ చేపట్టి 28న తుది ఓటరు జాబితా ప్రకటిస్తామన్నారు.. జిల్లాలోని 283 పంచాయతీల పరిధిలో 2576 వార్డులున్నాయని తెలిపారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 202981, మహిళా ఓటర్ల సంఖ్య 206573, ఇతరులు నలుగురితో కలిపి మొత్తం 409558 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల సంఖ్య 2576కాగా, బ్యాలెట్ బాక్సులు 2041 ఉన్నాయని తెలిపారు. జిల్లాలో మొదటి దశ పంచాయతీ ఎన్నికలు జనగామ నియోజకవర్గంలోని నర్మెట, తరిగొప్పుల, బచ్చన్నపేట, జనగామ రూరల్, లింగాలఘనపురం మండలాల పరిధిలోని వంద గ్రామ పంచాయతీల్లో జరుగుతాయని తెలిపారు. రెండో విడుతలో పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల పరిధిలోని 91 గ్రామ పంచాయతీల్లో జరుగుతాయని తెలిపారు. మూడో విడత స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని చిల్పూరు, స్టేషన్ ఘన్‌పూర్, జఫర్‌గఢ్, రఘునాథపల్లి మండలాల పరిధిలోని 92 గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూప, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, బీఎస్పీ, టీడీపీ ప్రతినిధులు భాస్కర్, రవి, విజయ భాస్కర్, ప్రకాశ్, శేఖర్, హరికృష్ణ పాల్గొన్నారు.

**ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక**

వానకాలం సీజన్‌కు సంబంధించి జిల్లాలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డీఎస్ చౌహాన్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రోహిత్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో 4 లక్షల 74 వేల 950 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. 2 లక్షల 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి 180 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్డీవో వసంత, డీసీఎస్‌వో సరస్వతి, డీసీఎస్ డీఎం హాతీరాం, కోఆపరేటివ్ అధికారి రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## చినమడూరులో అక్రమ లేఅవుట్ తొలగింపు

**పరిశీలించిన జనగామ ఆర్డీవో**

లేఅవుట్ గేటుకు అమ్మకం, కొనుగోళ్లు చేయొద్దని బోర్డు పెట్టించిన ఆర్డీవో కొమురయ్య

దేవరుప్పుల, సెప్టెంబర్ 18: మండలంలోని చినమడూరు రెవెన్యూ పరిధిలో 15,18,26 సర్వే నంబర్లలో ఎలాంటి అనుమతులు లేకుండా లేఅవుట్, ప్లాటింగ్ చేసి అమ్మకానికి పెట్టిన 35 ఎకరాల భూమిని జనగామ ఆర్డీవో కొమురయ్య బుధవారం పరిశీలించారు. ఆర్డీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీ, డీటీపీసీ అనుమతులు లేకుండా ప్లాటింగ్ చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. అందుకే వెంచర్‌ను తొలగిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి వెంచర్లు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. గ్రామంలో పంచాయతీ సెక్రటరీ, మండల స్థాయిలో ఎంపీవో, ఎంపీడీవో ఇలాంటి అక్రమ లేఅవుట్లు ఉంటే నోటీసులు జారీ చేసి తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హుస్సేన్, ఎస్సై సృజన్‌కుమార్, మండల పంచాయతీ అధికారి సురేశ్‌కుమార్, గిర్దావర్లు రాజు, ఆంధ్రయ్య, సర్వేయర్ అరుణజ్యోతి, చినమడూరు పంచాయతీ కార్యదర్శి కట్ల రాజు, ఇతర గ్రామాలకార్యదర్శులు మధుకర్, క్రాంతి, భాగ్య రాజు, నజీర్, మధు, శివారెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## 20న మన్‌సాన్‌పల్లిలో సీతాఫలాల వేలం

బచ్చన్నపేట, సెప్టెంబర్ 18 : మండలంలోని మన్‌సాన్‌పల్లిలో ఈ నెల 20న సీతాఫలాల వేలం నిర్వహిస్తున్నట్లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ధర్మరాజు తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు వెలం పాట ప్రారంభమవుతుం దన్నారు. శనివారం నుంచి వచ్చే డిసెంబర్ నెలాఖరు వరకు కాలపరిమితి ఉంటుందన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు ముందుగా రూ.5 వేలు డిపాజిట్ చెల్లించాలని ధర్మరాజు ఈ సందర్భంగా సూచించారు.

## గ్రామాలకు పంచాయతీ కార్యదర్శుల నియామకం

జనగామ రూరల్, సెప్టెంబర్18 : మండలంలోని ఆయా గ్రామాలకు నూతన పంచాయతీ కార్యదర్శులను నియమించారు. దీనికి సంబంధించిన వివరాలను ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్‌కుమార్ తెలిపారు. అడవికేశ్వాపూర్‌కు జ్యోతి, చీటకోడూరుకు వాసంతి, చౌడారం గ్రామానికి రాజు , ఎర్రకుంటతండాకు తిరుపతి రెడ్డి, గానుగుపహాడ్‌కు వాహిదుద్దీన్, గోపరాజుపల్లికి నవిత, మరిగడి, పెద్దతండా (ఎం)కు మహేందర్, ఓబుల్ కేశ్వాపూర్‌కు రేణుక, పసరమడ్లకు ప్రపుల్ కుమార్ రెడ్డి, వడ్లకొండ, పెద్దతండా(వై)కు మనోహర స్వామి, పెంబర్తికి కిరణ్ కుమార్, శామీర్‌పేటకు ఇత్తీకారుద్దీన్, సిద్దెంకికి మధు, వెంకిర్యాలకు కదీర్ పాషా, ఎల్లంలకు మహేందర్, ఎర్రగొల్లపహాడ్‌కు శ్రీనివాస్, యశ్వంతాపూర్‌కు ఇత్తీకారుద్దీన్‌ను గ్రామ కార్యదర్శులుగా నియమించినట్లు ఎంపీడీవో వెల్లడించారు

## ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు

రఘునాథపల్లి, సెప్టెంబర్ 18: షార్ట్ సర్క్యూట్‌తో ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగిన ఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ఖిలాషాపు రం రోడ్డుపై ఏఎస్ఆర్ గార్డెన్ వెనుకన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో బుధవారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో ట్రాన్స్‌పార్మర్ సమీపంలో పశువులు, గొర్రెలకాపరులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అనంతరం ట్రాన్స్‌కో అధికారులు ఘటనా స్థలికి వచ్చి విద్యుత్ సరఫరాను నిలిపివేసి మరమ్మతులు చేపట్టారు.

## నల్ల బ్యాడ్జీలతో గురుకుల ఉపాధ్యాయుల నిరసన

జనగామలో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 18 : జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, పెంబర్తి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో బుధవారం టీఎస్‌యూటీఎఫ్–గురుకుల జేఏసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్‌రావు, శ్రీనివాసరావు మాట్లాడుతూ గురుకుల పాఠశాల పని వేళలు విద్యార్థుల మానసిక వికాసానికి ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయులకు ఒత్తిడి లేకుండా పనిచేసేట్లు ఉండాలని పేర్కొన్నారు. టీఎస్‌యూటీఎఫ్, గురుకుల జేఏసీ నాయకులు కృష్ణ, చంద్రమౌళి, అనిత, శ్రీనివాసరావు, నర్సింహులుగౌడ్, నాగేశ్వర్‌రావు, కిషన్, వేణుమాధవ్, కృష్ణ, అర్పిత, సునీత పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

- **19 ఫీచర్లతో టీజీఎన్‌పీడీసీఎల్ యాప్**
- **జనగామ ఎస్ఈ టీ వేణుమాధవ్ వెల్లడి**

జనగామ, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ) : సాంకేతిక పరంగా విద్యుత్ వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు అరచేతిలో విద్యుత్ సేవలను 19 ఫీచర్లతో టీజీఎన్‌పీడీసీఎల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని జనగామ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ టీ వేణుమాధవ్ తెలిపారు. ఇందులో భాగంగా రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్ విధానం ద్వారా ఎక్కడైనా ఎలాంటి ఘటన జరిగినా జీపీఎస్ లొకేషన్ ద్వారా వినియోగదారుడి ఫోన్ కెమెరా నుంచి ఫొటో తీసి పంపవచ్చని తెలిపారు. అది నేరుగా సంబంధిత అధికారికి వెళ్లి వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తారని ఆయన చెప్పారు. కన్స్యూమర్ గ్రీవెన్సెస్ విధానం ద్వారా వినియోగదారుడికి సంబంధించిన సమస్యలను యాప్‌లో మీటర్ నంబర్, సమస్య వివరాలు నమోదు చేస్తే పరిష్కరిస్తామని వేణుమాధవ్ వివరించారు. విద్యుత్‌కు సంబంధించిన ప్రతి అంశంపై ఫిర్యాదు చేసుకునే సౌకర్యం ఇందులో ఉందన్నారు. కంప్లెయింట్ స్టేటస్ విధానం ద్వారా ఫిర్యాదు చేసిన సమస్యపై స్టేటస్‌ను యాప్‌లో చూసుకునే సౌలభ్యం ఉందన్నారు. రీఓపెన్ కంప్లెయింట్ వి ధానం ద్వారా ఫిర్యాదు చేసిన సమస్యపై సంతృప్తి చెందకపోతే తిరిగి చేసుకునే వీలుంటుందని, వినియోగదారులు సెల్ఫ్ రీడింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. నెలవారీ విద్యుత్ బిల్లులను స్వయంగా సెల్ఫ్ మీటర్ రీడింగ్ చేసుకొని, పేబిల్స్ ద్వారా విద్యుత్ బిల్లులను వినియోగదారుల సర్వీస్ నంబర్ నమోదు చేసుకొని రెండు నిమిషాల్లో చెల్లించవచ్చన్నారు. కాంటాక్ట్ ఆజ్ విధానం ద్వారా 24/7 పనిచేసే టోల్‌ఫ్రీ నంబర్లు, సమస్యల పరిష్కారం కోసం టోల్‌ఫ్రీ నంబర్లు 18004250028, 1912, మొబైల్ ఫోన్‌లో tgnpdcl యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని 19 రకాల సేవలు పొందాలని వేణుమాధవ్ కోరారు.

## ప్రజలకు ఉపయోగ పడేలా 'ఉపాధి' పనులు చేపట్టాలి

స్టేషన్‌ఘన్‌పూర్‌లో సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 18 : ఉపాధి హామీ పథకం అత్యధిక ప్రజలకు ఉపయోగపడేలా, కూలీలకు పనులు లభించేలా చేపట్టాలని ప్రిసైడింగ్ అధికారి, అడిషనల్ డీఆర్డీవో చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో విజయశ్రీ అధ్యక్షతన ఉపాధిహామీపై 1 ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 వరకు మండలంలో రూ.3 కోట్ల 85 లక్షల విలువైన పనులు నిర్వహించారు. 18 గ్రామాల్లో జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టిన ఉపాధిహామీ పనులపై కొలతలు తీసి రికార్డు చేయాలని ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి నాగేశ్వర్‌రావు, రాజు, క్వాలిటీ కంట్రోలర్ రాజవర్ధన్‌రెడ్డి, ఏపీవో ప్రేమయ్య పాల్గొన్నారు.

## అమరవీరులను అవమానించిన రాష్ట్ర ప్రభుత్వం

- **పోరాటయోధులకు తక్షణమే కలెక్టర్ క్షమాపణ చెప్పాలి**
- **సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి**

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి కనకారెడ్డి

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 18 : 'ప్రజాపాలన' పేరిట రాష్ట్ర ప్రభుత్వం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను అవమానపర్చిందని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 17 విలీన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రజా పాలన' పేరిట జిల్లా కలెక్టరేట్‌లో అధికారిక కార్యక్రమం నిర్వహించిందన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న నూటా ఆరేళ్ల దర్గ్యా నాయక్ వంటి వీరుడితో పాటు అమర వీరుల కుటుంబ సభ్యులను కనీసం ఆహ్వానించకపోగా సన్మానించలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో రైతాంగ సాయుధ పోరాట యోధులను సత్కరించారని ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో నిబంధనలకు విరుద్ధంగా పోరాట యోధులను సన్మానించని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా జరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని ఏ హోదాలో వేదికపైకి కలెక్టర్ ఆహ్వానించారని ఆయన ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా పాలన కొనసాగించకుంటే కలెక్టర్‌పై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

**డీపీఆర్వోపై చర్యలు తీసుకోవాలి**

కలెక్టరేట్‌లో జరిగే ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి సందానకర్తలుగా పనిచేస్తున్న విలేకరులకు సరైన సమాచారం ఇవ్వకుండా, సముచిత స్థానం కల్పించకుండా అగౌరవపరుస్తున్న డీపీఆర్వో పల్లవి, అదనపు పీఆర్వో శ్రీనివాసరావుపై కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. నాయకులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, బూడిద గోపి, ఇర్రి అహల్య, జోగు ప్రకాశ్, చందు నాయక్, లింగం, వెంకటమల్లయ్య, శ్రావణ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## 23న బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సదస్సు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 18 : ప్రముఖ ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల అవగాహన సదస్సును ఈ నెల 23వ తేదిన ఉదయం 10 గంటలకు జనగామ జిల్లా కేంద్రంలోని టెలిఫోన్ ఎక్స్‌చేంజ్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు సబ్ డివిజనల్ అధికారి చంద్రగిరి ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొబైల్ రేడియేషన్, సైబర్ నేరాలు, ఫేక్ ఫోన్ కాల్స్, బీఎస్ఎన్ఎల్ 4జీ ఆధునీకరణపై అవగాహన వినియోగదారులను చైతన్యపర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎస్ఎన్ఎల్ డీజీఎం, ఏజీఎం, ట్రాయ్ అడ్వైజరీ మెంబర్ అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు.

## 27న జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 18: జాతీయ యువజనోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక పోటీలు ఈ నెల 27న ఉదయం 9 గంటలకు జనగామ పట్టణంలోని జూబ్లీ ఫంక్షన్ హాల్లో జరుగుతాయని జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి బీ వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 15 నుంచి 29 ఏళ్లవయసున్న యువకులు అర్హులు అని పేర్కొన్నారు. జానపద నృత్యం, జానపద పాటలు, కవిత్వం, వ్యాస రచన (హిందీ, ఇంగ్లీష్), పెయింటింగ్, యువక్రితి (హస్తకళలు), సైన్స్ మేళా విభాగాల్లో గ్రూప్, సోలోగా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 25వ తేదిలోపు జిల్లా కలెక్టరేట్‌లోని యువజన, క్రీడలశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## బాధితులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

నర్సింహులును పరామర్శిస్తున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల, సెప్టెంబర్ 18: మండలంలోని పలు గ్రామాల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం పర్యటించారు. నీర్మాలలో ఏఎంసీ డైరెక్టర్ కుతాటి నర్సింహులు అనారోగ్యానికి గురై దవఖానలో చికిత్స పొంది రాగా ఆయనను పరామర్శించారు. చౌడూరులో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మూల రవి అనారోగ్యానికి గురికాగా పరామర్శించారు. అనంతరం చౌడూరులో మండల ముఖ్య నాయకులతో ఎర్రబెల్లి చర్చించారు. గ్రామాల్లో బీఆర్ఎస్ నేతృత్వంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సమీక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందర రాంరెడ్డి, బస్వ మల్లేశ్, చింత రవి, కొత్త జలేందర్‌రెడ్డి, కోతి ప్రవీణ్, వంగ అర్జున్, నీర్మాల గ్రామ అధ్యక్షుడు మేడ విద్యాసాగర్, కాడబోయిన యాదగిరి, పాము మోహన్, ఇంద్రస్వామి, ఖాసీం, మాజీ సర్పంచ్ రాజన్న, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మేకల సంపత్ ఉన్నారు.

## నేడు రాజకీయ పార్టీలతో సమావేశాలు

బచ్చన్నపేట/లింగాలఘనపురం/జనగామరూరల్, సెప్టెంబర్ 18 : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని ఈ నెల 19న మండల పరిషత్ కార్యాలయాల్లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు బచ్చన్నపేట, లింగాలఘనపురం, జనగామ ఎంపీడీవోలు మల్లికార్జున్, జలేందర్‌రెడ్డి, ఉప్పుగల్లు సంపత్ కుమార్ బుధవారం వేర్వేరుగా విలేకరులతో మాట్లాడారు. గురువారం ఉదయం 11 గంటలకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశానికి హాజరు కావాలని వారు కోరారు.

## లింగాలఘనపురం మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్‌గా సునీత

లింగాలఘనపురం, సెప్టెంబర్ 18 : మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్‌గా సునీత బుధవారం బాధ్యతలు చేపట్టారు. కొడకండ్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా ఉన్న సునీతను ఇక్కడికి బదిలీ చేశారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన పుష్పకుమారిని నర్మెటకు బదిలీ చేశారు. లింగాలఘనపురంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ప్రిన్సిపాల్‌గా పుష్పకుమారి విధులు నిర్వర్తించారు. ఆమెతోపాటు ఇక్కడి 20 మంది అధ్యాపకులు, సిబ్బందిని ఇతర పాఠశాలలకు బదిలీ చేశారు